ఈదురుగాలుల బీభత్సం... ఇంటిపై కూలిన వృక్షం

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడనం కారణంగా మన్య ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తోడు ఈదురు గాలులతో కూడిన ప్రకృతి బీభత్సానికి అల్లూరి జిల్లా అతలాకుతలం అవుతుంది. మంగళవారం రాత్రి నుంచి వీస్తున్న ఈదురు గాలులతో లంబసింగి పంచాయతీ లోను, అదేవిధంగా పెద్ద బరడ పంచాయతీ లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో భారీ వృక్షాలు నేలకూలాయి. బుధవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా విపరీతమైన ఈదురు గాలుల దుమారంతో కురిసిన వాన ప్రజలను ఇబ్బందుల్లో పడేసింది. ఈ నేపథ్యంలో నక్కా ప్రభ, కృష్ణ నివాస గృహంపై భారీ వృక్షం కోలడంతో గృహంపై, అదే క్రమంలో బాత్రూం పై ఉన్న రేకులు, నీటి పైపులు విరిగిపోయాయి.

డిగ్రీ అడ్మిషన్స్ రిజిస్ట్రేషన్‌కు ఈనెల 25 చివరి తేదీ

విశాలాంధ్ర-అనంతగిరి : శృంగారపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కేశవ తెలిపారు. ఈరోజు అనంతగిరి జూనియర్ కళాశాల సందర్శించి అనంతరం అనంతగిరి ప్రాంతంలోని విద్యార్థులకు డిగ్రీ చేరేందుకు మా కళాశాల ఎంచుకోవాలని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్నటువంటి వసతులు గురించి వివరంగా వివరించారు. మా కళాశాలలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, కెమిస్ట్రీ, ఫిజిక్స్, కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలకు హాజరైతే ఉచితంగానే రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 25వ తేదీన ముగుస్తుందని తెలిపారు. తమ కళాశాలలో బిఏ పొలిటికల్ సైన్స్ మరియు ఎకనామిక్స్, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కెమిస్ట్రీ, బిఎస్సి మ్యాథమెటిక్స్ కోర్సులు కళాశాలలో అందిస్తున్నామని తెలిపారు, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా ఉందని తెలిపారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 25వ తేదీ లోపల తమ రిజిస్ట్రేషన్ ఓఏఎండిసి వెబ్సైట్ నందు చేసుకోవాలని తెలిపారు. గిరిజన ప్రాంత విద్యార్థులకు మా కళాశాల అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేశారు. కళాశాల అడ్మిషన్ల కోసం ఈ క్రింది నంబర్లు సంప్రదించవలసిన తెలియజేశారు. 9490430356, 9000244642, 9475354647, 9949611056 ఈ కార్యక్రమంలో కామర్స్ లెక్చర్ డాక్టర్ జి ఈరన్న, మ్యాథమెటిక్స్ లెక్చరర్ ఎస్కే వలి ఖాన్ మరియు కెమిస్ట్రీ లెక్చరర్ పి భాస్కరరావు పాల్గొన్నారు.

గుర్ర గరువులో వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : మండలంలోని మోదాపల్లి పంచాయతీ గుర్ర గరువు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి 40 మందికి వైద్య సేవలు అందించామని ఈదుల పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. నరసింహరావు తెలియ జేసారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి గుర్రగరువు గ్రామంలో జ్వరాలు ఉన్నాయని సమాచారం రావడంతో వెంటనే వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసారు. ఐ.టీ.డి. ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశాల మేరకు గుర్ర గరువు గ్రామంలో లో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. నరసింహరావు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే చేయడం జరిగిందన్నారు. 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆర్ టిటి పరీక్షలు నిర్వహించగా మలేరియ నెగిటివ్ వచ్చిందన్నారు. 6 గురు సాదారణ జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్య సేవలు అందించి మందులు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా రక్తపూతలు సేకరించడం జరిగిందన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులు కారణంగా ఎక్కువగా చర్మ వ్యాదులు, జలుబుతో బాధపడుతున్నారని చెప్పారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని దోమ తెరలు వినియోగించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. గ్రామంలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎస్ వరహాల నాయుడు, హెచ్. వి. కొండమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, ఎ. ఎం. ఓ సోముదొర తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ ఆగని సహాయక చర్యలు

విశాలాంధ్ర-కూనవరం : గోదావరి వరద తగ్గ ముఖం పట్టినప్పటికీ పనులు లేక నిత్యాసర వస్తువులు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్న వరద బాధితులదరికీ ప్రభుత్వం బుధవారం కూరగాయలు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఇక్కడే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గర్భిణీలకు రోగులకు ప్రత్యేక వైద్య సదుపాయాన్ని కల్పించారు. జిల్లా వైద్యాధికారులు కోతులగుట్ట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రోగులకు అందుతున్న సేవలను పర్యవేక్షించారు. కూనవరం ఎస్సై కే శ్రీనివాస్ తమ సిబ్బందితో పంపిణీ కార్యక్రమాలను వర్షంలోనూ ఆగకుండా సజావుగా పంపిణీ చేశారు. కాగా కూనవరం భద్రాచలం ప్రధాన రహదారిపై ఇంకా కొన్నిచోట్ల వరద నీరు తగ్గకపోవడంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడలేదు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యుత్తమ నేత్ర వైద్య సేవలు

ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్యామల

విశాలాంధ్ర-బెలగాం : రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఆరోగ్య సురక్ష, కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో గతంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరాలలో నేత్ర పరీక్షలు చేసి కేటరాక్ట్ (అంతర కుసుమం) టెరిజియం (కొయ్యకండ) గుర్తించిన వారికి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగంలో రోజూ వారి నేత్ర పరీక్షలలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నేత్ర వైద్య నిపుణులు డా. వెంకటేష్ నిర్వహిస్తున్నట్లు మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత వసతి, భోజనం, కళ్ళజోళ్లు మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు పూర్తయి ఇంటికి వెళుతున్న రోగులకు ఆసుపత్రి నేత్ర వైద్య నిపుణులు మరియు ఆర్ఎంఓ డాక్టర్ శ్యామల పలు సూచనలు, జాగ్రతలు వివరించారు. జిల్లా ఆసుపత్రిలో మాలాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యతను తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థకు రోగులు ధన్యవాదాలు తెలిపారు.

వరద భాధితులకు అన్నివిధాలా సహాయ సహకారాలు...

ట్రాక్టర్, నాటు పడవలో కలెక్టర్ ప్రయాణం, పర్యవేక్షణ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం/కూనవరం : వరద బాధితులకు పూర్తీ స్థాయిలో వరద సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన నిత్యావసర సరుకుల పంపిణీ జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కూనవరం మీదుగా వి.ఆర్.పురం మండలానికి ట్రాక్టరులో, నాటు పడవలో జిల్లా కలెక్టర్ ముంపు గ్రామాలలో ప్రయాణించారు. ముందుగా జీడిగుప్ప, రాయి గూడెం గ్రామాలలోని వరద బాధితుల కొండగట్టుపై టార్పాలిన్లతో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న గూళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రాత్రి సమయంలో చీకట్లో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బియ్యము, కందిపప్పు, వంటనూనె, కూరగాయలు అందినది లేనిది కలెక్టర్ ఆరా తీసారు. రాత్రి సమయంలో కిరోసిన్ దీపాలు ఏ విధంగా ఉపయోగించుచున్నది స్వయంగా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. అనంతరం మునకలపల్లి గ్రామంలో వరద బాధితుల తాత్కాలిక బరకాలు షెడ్లకు వెళ్లి కూరగాయలు నిత్యవసర వస్తువులు కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితులకు ఎప్పటి కప్పుడు సహాయక చర్యలు చేపట్టే విధంగా లాంచీలు, నాటు పడవలు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ టీములను, ఫైర్, పోలీస్ అధికారు లను సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా నాలుగు మండలాల్లోని వరద బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆయా మండలాలకు దగ్గరలో ఉన్న ఆసుపత్రులలో ముందుగానే జాయిన్ చేయడం జరిగిందని, వరద బాధితులకు ఎక్కడైనా సమస్యలుంటే కంట్రోల్ రూమ్‌కు తెలియపరిచిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన బాలబాలికలకు ఎక్కడికక్కడ పౌష్టిక ఆహారం అందించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్‌కుమార్ తహసిల్దార్లు మురళీకృష్ణ, సయ్యద్ మౌలానా, ఎంపీడీవోలు ఎ. లక్ష్మీ రెడ్డి, ఫణీంద్ర, వెలుగు ఏపీఎం జి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతతో సొవ్వా ఆశ్రమ పాఠశాల గిరి విద్యార్థి మృతి

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలోని సొవ్వా ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో రక్తహీనతతో బాధపడుతూ గిరిజన విద్యార్థి మృతి చెందిన సంఘటన. దీనికి సంబంధించి వివరాలు. మాస్ లాజరస్(13) అనే గిరిజన విద్యార్థి ఆ పాఠశాలలో ఏడో తరగతిలో విద్యనభ్యసిస్తున్నారని బాధిత కుటుంబీకులు తెలిపారు. బాధిత విద్యార్థి ఆరోగ్య పరిస్థితి బాగులేక స్వగ్రామం గసభలోని తల్లిదండ్రుల చెంతనే ఉంటున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తల్లిదండ్రులు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మధ్యాహ్నం బాదిత విద్యార్థి మృతి చెందారని కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. పాడేరు ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో రక్తహీనతతో బాధపడుతున్న గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ చూపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రామారావు డిమాండ్ చేశారు. రక్తహీనతకు గురైన గిరిజన విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ విషయంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాశరథిని వివరణ కోరగా గతేడాదిలో బాధిత విద్యార్థి ఆరో తరగతిలో చేరి మధ్యలోనే బడి మానేశారన్నారు. ఈ ఏడాదిలో పాఠశాల పునఃప్రారంభానికి ముందు బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు బాధిత విద్యార్థి స్వగ్రామానికి చేరుకుని తల్లిదండ్రులను ఒప్పించడం జరిగిందన్నారు. విద్యార్థి ఈ ఏడాదిలో ఒకరోజు కూడ పాఠశాలకు హాజరు కాలేదని ఆయన తెలిపారు.

ఇళ్లు కూలిపోయి, పంట నష్టం జరిగినా గ్రామాల్లో పర్యటించని అధికారులు

గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర పెదబయలు/పాడేరు న్యూస్ : పది రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ఆదివాసి ప్రాంతంలో అనేకమంది ఆదివాసుల ఇల్లులు కూలిపోయి పంటలు పూర్తిగా నష్టపోయిన ఆ గ్రామాలకు పర్యటించి నష్టం అంచనా వేయటంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ బుధవారం పెదబయలు మండలం కుంతర్ల పంచాయతీ బర్రె మామిడి తదితర గ్రామాలకు గిరిజన సమాఖ్య, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పర్యటించడం జరిగిందని,బర్రె మామిడి గ్రామంలో కించాయి సింహాచలం తండ్రి గుండు దొర భారీ వర్షాలకు ఇల్లు సగం కూలిపోయి, ఐదు బస్తాల ధాన్యము ఇంటి సామాగ్రి ధ్వంసంవడం జరిగిందన్నారు. అదేవిధంగా ముంచంగి రాజుబాబు తండ్రి బోంజుబాబు, ఇంటి సగం గోడ కూలిపోయిందని, లోచలి నుకలమ్మ భర్త బాలు నాయుడు. గోడ కూలిపోయిందని, వంతల చిట్టి నాయుడు అరటి తోట, మొక్కజొన్న, కొండకందు చెట్లు గాలివానకు చెట్లు పూర్తిగా విరిగి, నేలకోరికిపోయి నేలమట్ట మైందన్నారు. చుట్టుపక్కల గ్రామాలలో పంట పొలాలు కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు గ్రామాల్లో తిరిగి ఇల్లులు కూలిపోయిన, పట్టలు నష్టపోయిన వాటిపై గ్రామల్లో పర్యటించి అంచనా వేయటంలో అధికారులు పూర్తి విఫలమవుతున్నారని వారు అన్నారు.

ఆదివాసి ప్రాంత మారుమూల గ్రామాలకు అధికారులు పర్యటించి ఇల్లులు కూలిపోయి పంట నష్టం కలిగిన రైతులకు తక్షణమే ఆదుకొని నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వంతల బాలం నాయుడు, సిరగం రమణదొర కించాయి సింహాచలం, పూటి రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

ప్రకృతి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ప్రకృతి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అవసరమైన సంపదను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో ఏప్రాంతాలలో పశుసంపద అధికంగా ఉందో, ప్రకృతి వ్యవసాయం పండించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారో, ప్రకృతివ్యవసాయం సాగుకు సానుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఎరువులు, రసాయనక మందులు వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం పండించే విధంగా కృషి చేయాలన్నారు. ఏరకమైన ఎరువులు, రసాయనక మందులు వాడుకుండా ప్రకృతివ్యవసాయం సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన పంటల ఉపయోగాలను ప్రజలకు తెలియాలన్నారు. కరపత్రాలు, పుస్తకాలు, వీడియోలు ద్వారా ప్రకృతివ్యవసాయ సాగును పెంచేందుకు ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. చిరుధన్యాల సాగు, ఉపయోగం కూడా ప్రచారం చేయాలన్నారు. ఆర్గానిక్ స్టాల్స్, ప్రాసెసింగ్ యూనిట్స్, ఎఫ్ బి ఎ ఉత్పత్తుల స్టాల్స్ లేదా ఇతర మార్గాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఖాళీగా ఉన్న ప్రభుత్వం స్థలాల్లో కిచెన్ గార్డెన్ సాగుకుచర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఐరన్ సమృద్ధిగా ఉన్నపంటలను సాగు చేయాలన్నారు. కౌలు రైతుల రుణ దరఖాస్తు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రైతు సమస్యలను తీర్చడానికి వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా వర్షా కాలానికి తగ్గట్టుగా ముందుస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వై.సత్యంనాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్, ఇన్ ఛార్జ్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాధాకృష్ణ, నాబార్డ్ డిడిఎం దినేష్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ, జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం షణ్ముఖరావు, ఉద్యాన శాఖ అధికారులు, ఎన్జిఓ ప్రతినిధులు డి.పారినాయుడు తదితరులతోపాటు ఏపి సిఎన్ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చట్టానికి లోబడే లేఅవుట్లు వేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: మున్సిపల్ చట్టానికి లోబడి లే అవుట్లను వేసి మున్సిపల్ అనుమతులు పొందాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. పురపాలక సంఘ పరిధి 2వ సచివాలయం నందలి సౌంధర్య నారాయణమూర్తి నగర్ వెనుక భాగములో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లే-అవుట్ ను వేసినందున, సదరు లే-అవుట్ నందు వేయబడిన సర్వే రాళ్ళను పూర్తిగా తొలగించి, సంబంధిత స్థల యజమానులకు ఈ కార్యాలయము నుండి ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘ చట్టము, 1965 నందలి నిబంధనలకు లోబడి నోటీసులు జారీచేసినప్పటికీ, సంబంధిత లే-అవుట్ యజమానుల వద్ద నుండి నేటి వరకు ఎటువంటి సమాధానమును రాలేదని తెలిపారు. అందుకుగాను సదరు లే అవుట్లో ఏర్పాటు చేసిన రోడ్ల యందు రాకపోకలకు వీలులేకుండా సంబంధిత అనుసంధానములను తొలగించుట జరిగిందన్నారు.తదుపరి పార్వతీపురం పురపాలక సంఘ పరిధిలో క్రొత్తగా లే-అవుట్లు ఏర్పాటు చేయదలచినవారు, ప్రభుత్వ నిబంధనలకు ప్రాప్తికి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టము,1965 నందలి షరతులకు లోబడి సంబంధిత అనుమతులు పొందిన పిదప మాత్రమే లే-అవుట్లను ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందుకు భిన్నముగా వ్యవహరించిన యెడల ప్రభుత్వ నిబంధనల ప్రాప్తికి సంబంధిత అనాధికార లేఅవుట్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకో బడునని హెచ్చరించారు.

గిరిజనేతురలకు అందలం.. గిరిజనులకు మొండిచేయి

మంత్రి తీరుపై గిరిజన సంఘాలు ఆగ్రహం

విశాలాంధ్ర-సాలూరు : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి గిరిజనేతురల సేవలో ముందున్నారని, గిరిజనులకు మెండిచేయి చూపుతున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆరోపించారు. బుధవారం సాలూరు పట్టణం లో ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో వారు విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాలక రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది నియామకాలు కావడంతో గడిచిన ఐదేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న పొరుగు సేవల ఉద్యోగులు ఉపాధి కోల్పోయారన్నారు. ఉపాధి కోల్పోయిన వారికి మరొక చోట అవకాశం కల్పిచాలని వారంతా కోరుతున్నారన్నారు.ఈ తరుణంలో ఉపాధి కోల్పోయిన గిరిజన ఉద్యోగులకు ఉపాధి కల్పించకుండా కంప్యూటర్ ఆపరేటర్‌లుగా విధులు నిర్వర్తించిన గిరిజనేతరులు అయిన జి.రమేష్, డి.తేజస్వినిలను సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్‌లగా నియామకం చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ఉపాధి కోల్పోయిన వారిలో గిరిజనులు అధికంగా ఉంటే గిరిజనేతురలకు ఉపాధి కల్పించి విధుల్లోకి తీసుకోవడాన్ని గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఉపాధి కోల్పోయిన ఏకలవ్య బోధన, బోధనేతర సిబ్బందికి తక్షణమే ఉపాధి కల్పించి వారందరికీ న్యాయం చెయ్యాలని వారంతా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పల్లా సురేష్, ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంటికుప్పల రామకృష్ణ, ఆరిక చంద్రశేఖర్, చెల్లూరి సీతారాం, జట్ల బంగారాజు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ అర్జునరావు ఆశయాల సాధనకు కృషి చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు

విశాలాంధ్ర-కురుపాం : కామ్రేడ్ మండంగి అర్జునరావు ఆశయ సాధన కోసం సిపిఐ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు కోరారు. బుధవారం మండలంలోని గోటివాడ గ్రామంలో కా.మండంగి అర్జునరావు 3వ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద పార్వతీపురం మన్యం జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి కా" కూరంగి మన్మథరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి కా" మండంగి అర్జునరావు శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని 6 సంవత్సరాలు విశాఖ సెంట్రల్ జైల్లో జైలు జీవితం అనుభవించి జైలు నుంచి విడుదలై వచ్చిన తరువాత మాతృ సంస్థ అయిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వం పొందుతూ గిరిజన, దళిత, ఇతర బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి గిరిజన హక్కుల కోసం హర్నిశలు కృషిచేసి ఆయన మరణించడం అయినది. ఆయన స్ఫూర్తితో ఇప్పుడు ఉన్నటువంటి సమస్యల మీద యువత గిరిజన ఇతర బడుగు బలహీన వర్గాలు సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆయన ఆశయాల కోసం యువత హక్కులు కాపాడుటకు కృషి చేయవలసిందిగా ప్రజా పోరాటాల ద్వారానా హక్కులు సాధనకే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా వెంపటాపు భారతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుగుబిల్లి సూరయ్య, కుండంగి లింగరాజు, కూరంగి గోపి నాయుడు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు), జిల్లా సమితి సభ్యులు పువ్వల ప్రసాదు, మండంగి సింగన్న, అర్జునరావు కుటుంబ సభ్యులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ఇతరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు

16 వాహనాలపై కేసులు నమోదు

నలభై వేల రూపాయల అపరాధ రుసుం వసూలు : కాశీరాం నాయక్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రయాణికులను పరిమితిని మించి వాహనాల్లో ఎక్కించరాదని ఏఎంవిఐ కాశీరాం హెచ్చరించారు. బుధవారం గుమ్మలక్ష్మీపురం కురుపాం మధ్య ఆర్టీసీ అధికారులతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రయాణికులతో ప్రయానిస్తున్న సరుకు రవాణా వాహనములు ఆటో రిక్షా/మాక్స్ కాబ్లు అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తూ రోడ్ ప్రమాదాలకు గురిఅవుతున్న నేపథ్యంలో రాష్ట్ర రవాణాశాఖ ఉన్నతాధి కారులు కలెక్టర్ ఆదేశాల ప్రకారం, జిల్లా రవాణా శాఖ గత వారం రోజులుగా అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఆటో రిక్షాలను ప్రత్యేక తనిఖీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక తనిఖీలలో భాగంగా జిల్లా రవాణా శాఖాధికారి శశికుమార్ ఆదేశాలమేరకు తనిఖీలను నిర్వహించి అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న 16 వాహనాలపై కేసులు పెట్టి సుమారు 40 వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయుట వాహనములను సీజ్ చేయుట జరిగిందన్నారు. అధిక ప్రయాణికులతో ప్రయానించుట వలన కలిగే రోడ్ ప్రమాదాలపై వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించుట జరిగిందన్నారు.ఈ వాహన తనిఖీల్లో పార్వతిపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఈఎస్ కే.దుర్గ, మరిపి శ్రీనివాసరావు, వి.ఎల్.నాయుడు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ వాటర్ ట్యాంకులు శుభ్రం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీ పరిధిలో వివిధ వాటర్ ట్యాంకుల చుట్టుప్రక్కల మంగళవారం శుభ్రం చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్య పక్షోత్సవాలలో భాగంగా వార్డుల్లో ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్యాంగ్ వర్కు వార్డుల పరిధిలో ఉన్న మున్సిపల్ ఆఫీస్ వెనుకవైపు, జగన్నాధపురం, కొత్తవలస, బెలగాం వాటర్ ట్యాంకుల చుట్టు ప్రక్కల ప్రదేశాలను శుభ్రం చేయడం, పూడిక తీత పనులు, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ తదితర పనులు ఇందులో భాగంగా చేపట్టామని ఆయన వివరించారు.స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ రామారావు, మేస్త్రీలు గోపాల్, సాయి, శానిటేషన్ సెక్రెటరీ అచ్చుత్ పాల్గొన్నారు.

ఆధార్ స్పెషల్ కాంపెయిన్ సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో అప్పారావు

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ స్పెషల్ కాంపెయిన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ అప్పారావు సూచించారు. 25/7/24 నా కురుపాం సచివాలయం 1 వద్ద ఆధార్ స్పెషల్ కంపెయిన్ (పుట్టిన పిల్లలకు, ఆధార్‌లో అడ్రెస్స్ మార్పులు మొదలైనవి) నిర్వహించడం జరుగును కావున అవసరమైన వారు ఉపయోగించుకోవలసినదిగా కోరారు.

కాన్పూర్ ఇంజనీరింగ్ సీటు సాధించిన ఆదివాసి విద్యార్థి

విశాలాంధ్ర-సీతంపేట : ప్రభుత్వ ఐటిఐలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న మూటక గోపాలకృష్ణ కుమారుడు గిరిజన విద్యార్థి మూటక రోహిత్ కుమార్ ఇస్రో ఇంజనీర్, కాన్పూర్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో సీట్ సాధించాడు. ఎలాంటి కోచింగ్ లేకుండా మొదటి ప్రయత్నంలోనే సీట్ సాధించారు. విద్యార్థి దేశ అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థి కృషి పట్ల తల్లిదండ్రులు, సహచర విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఫైర్ స్టేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

మంత్రికి ఎమ్మెల్యే జయకృష్ణ వినతి

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నగర పంచాయితీ పరిధిలో పూర్తిగా శిధిలావస్థలో ఉన్న ఫైర్ స్టేషన్ నూతన భవన నిర్మాణం కొరకు, గారమ్మ తల్లి మండపం నిర్మాణం కొరకు ఫైర్ డిపార్ట్మెంట్ వారి నుండి అవసరమగు స్థలం ఇప్పంచవలసినదిగా హెూం మినిస్టర్ వంగల పూడి అనితకి వినతి ఇచ్చారు. పాలకొండలో నెలకొన్న సమస్యలపై వివరిస్తున్న నియోజకవర్గ ఎంఎల్ఏ నిమ్మక జయకృష్ణ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్‌కుమార్, కాపు వీధి నాయకులు పాల్గొన్నారు.

పిహెచ్‌సీకి మౌలిక వసతులు, వైద్య పరికరాలను ఎస్‌బీఐ అందజేత

విశాలాంధ్ర-బలిజీపేట : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వైద్య పరికరాలను స్టేట్ బ్యాంక్ అందజేసినట్లు డాక్టర్ కిరణ్మై తెలిపారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ అమరావతి కేంద్రంలో స్టేట్ బ్యాంక్ వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వైద్య పరికరములు, డైనింగ్ టేబుల్, ఎక్స్‌రే మిషన్ స్టాఫ్ నర్స్ సంబంధించిన పరికరంలో బేబీ కిట్స్ తదితర సామగ్రితోపాటు కుర్చీలు, టేబుల్స్ అందజేసినట్లు తెలిపారు. వీటి విలువ సుమారుగా 8 లక్షలు రూపాయలు విలువ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గుడివాడ నాగమణి, జెడ్పీటీసీ అలజంగి రవి కుమార్, వైద్యసిబ్బంది కర్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజీ : 2

అల్లూరి సీతారామరాజు - పార్వతీపురం మన్యం

గురువారం 25, జూలై 2024

ముంపు ప్రాంతాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయక చర్యలు

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు డివిజన్‌లోని వరద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయక చర్యలలో పాల్గొని రెడ్ క్రాస్ బృందం సేవలందిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం వరద ముంపు గ్రామాలకు కూనవరం మండలం శబరి కొత్తగూడెం తదితర గ్రామాలలో పునరావస కేంద్రాలలో పర్యటించి పలు సామాగ్రి అందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్వచ్ఛందంగా సేవ దృక్పథంతో విపత్తుకర పరిస్థితులలో ముందుంటుందని రెడ్ క్రాస్ సొసైటీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ లోహితస్, అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు చింతూరు ఎన్ఎస్ఎస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

పోలవరం కోసం బడ్జెట్లో రూ.12 వేల కోట్లు కేటాయించడం హర్షణీయం

విశాలాంధ్ర-చింతూరు : పోలవరం నిర్మాణం కోసం బీజేపీ కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కోసం నిన్న పార్లమెంటులో 12 వేల కోట్ల రూపాయలు కేటాయించడం హర్షణీయమని బి జే పి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చింతూరు మండల అధ్యక్షుడు డివిఎస్ఎస్ రమణారెడ్డి గృహంలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కేటాయించిన నిధులను ముఖ్యమంగా నిర్వాసితులకు కేటాయించి న్యాయం చేయాలని లేనియెడల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతారని గత ప్రభుత్వాలు కేంద్ర నిధులను పోలవరం నిర్వాసితుకలు కాకుండా పక్కదారి పట్టించి నష్టం కలిగించాయని అవినీతిని ప్రోత్సహించారని అటువంటి పరిస్థితి రాకుండా సీఎం చంద్రబాబు న్యాయం చేయాలని కోరారు. అలాగే కేంద్ర బియ్యాన్ని వరద బియ్యంగా చూపవద్దని కోరారు. విలీన మండలాల్లో వరద బాదితులకు అగస్టు, సెప్టెంబరు నెలలకు ఇవ్వాల్సిన గరీబ్ కళ్యాన్ యోజన కేంద్ర ఫ్రీ బియ్యాన్ని అధికారులు వరద బియ్యంగా ఇస్తూ వరద బాదితులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా ఆపుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని వెంటనే వరద బియ్యాన్ని నిత్యవసర వస్తువులు కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించాలని, వరద ముంపుకు బ్లాక్ అయిపోయిన అన్ని గ్రామాలకు కూడా అన్ని సహాయ సహకారాలు అందించాలని బీజేపీ నాయకులు పాయం వెంకయ్య, డీవీఎస్ రమణారెడ్డి, కట్టం ముత్తయ్య, మడివి కన్నారావు విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు.

కేంద్ర బడ్జెట్లో ఏపీకి పెద్దపీటపై

ఏపీ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం : బిజెపి కోకన్వీనర్ శెట్టి రాజు

విశాలాంధ్ర-ఎటపాక : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రాష్ట్రానికి మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధుల కేటాయింపుపై అరుకు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ శెట్టి రాజు సహా పలువురు ఎన్‌డిఏ పార్టీ శ్రేణులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. 15 వేల కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణం కొరకు కేటాయిస్తుండటం తదుపరి త్వరలోనే పోలవరం పూర్తి చేస్తామని, రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రివర్యులు నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రసంగించడం పట్ల హర్షద్వానాలు పార్టీ కార్యకర్తలతో వెలువెత్తుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కలలుగన్న రాజధాని, అభివృద్ధికి తన వంతు కృషిచేసిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటూ చరిత్ర సృష్టిస్తారని ఆయన తెలిపారు.

కలెక్టర్‌కు వైఎస్సార్ సీపీ నాయకులు వినతి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐఏఎస్ మండలానికి వచ్చిన సందర్భంగా ఆయనను ధర్మాతలగూడెం వద్ద కలిసిన వైసిపి మండల నాయకులు శబరి, గోదావరి వరద బాధితుల తరుపున పలు సమస్యలు జిల్లా కలెక్టర్కు వరద ముంపు బాధితుల సమస్యలను విన్నవించారు. ఇప్పటికి గోదావరి వరద వచ్చి సుమారు వారం రోజులు కావస్తుందని ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని గోదావరి పట్టిన వారికే కాకుండా గ్రామాల చుట్టూ నీరు చేరున ప్రతి గ్రామానికి వారందకి నిత్యావసర సరుకులు, కూరగాయకు టార్పాలిన్‌లు, ఇవ్వాలని అలాగే గోదావరి వరదలు పెరిగితే కరెంటికి అంతరాయము కలుగుతుందనీ కరెంట్ బాధలు పోవాలంటే పెద మట్టపల్లి నుంచి కుందులూరు మీదుగా చింతూరు సబష్టషన్ వరకు కరెంట్ లైన్ లాగినట్లు ఐతే కరెంట్‌కి నిరంతరాయంగా ఉంటుందని కలెక్టర్‌ని కోరటం జరిగినది, వడ్డీ గూడెం సర్పంచ్, సోడే నర్సమ్మ, చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు మాట్లాడుతూ మా పంచాయతీ పరిధి లోని గ్రామాల ప్రజలకు పోలవరం ఆర్ అండ్ ఆర్ త్వరగా ఇవ్వాలని ఈ బాధలు మేము పడ లేమని ఆ గ్రామ పంచాయతీ లో వరద బాధితుల సమస్యలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్ సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, అరకు పార్లమెంట్ కార్యదర్శి బొడ్డు సత్యనారాయణ,వైస్ మండల ప్రెసిడెంట్ చిక్కాల బాలు, మండల నాయకులు ముత్యాల గౌతమ్,కోటం జయరాజు, వడ్డీగూడెం ఉప సర్పంచ్ కోట్ల శ్రీను, చీమల కాంతరవు మామిడి బాలాజీ, మాచర్ల వెంగలరావు, ముత్యాల జైరాజు, మోడెమ్ నరేష్, గూటలా ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రజలు ఊపిరి పీల్చుకునే బడ్జెట్ ఇది

ఐదేళ్ల జగన్ పాలనలో ఏపీ 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది
అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజన గ్రామాలు
పాడేరు తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-పాడేరు : ఐదేళ్ల జగన్ పాలనలో ఏపీ సుమారు 20 ఏళు వెనక్కి వెళ్లిందని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆ ప్రకటనల వారు మాట్లాడుతూ ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఊపిరి పీల్చుకునే బడ్జెట్ ఇది. బడ్జెట్ ద్వారా ఏపీకి నూతన విశ్వాసాన్ని కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు" తెలుపుతున్న అన్నారు. అమరావతికి రైతులు భూములు ఇస్తే జగన్ స్మశానం చెయ్యాలని చూశారు కూటమి ప్రభుత్వం ఏర్పటుతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. మా ప్రభుత్వంలో కేంద్రం నుంచి అమరావతికి నిధులు ప్రకటన రావడం సంతోషాదాయకం. భవిష్యత్తులో కూడా అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామనడం సంతోషకరమైన విషయమని ఆమె కొనియాడారు. వెనుకబడిన ప్రాంతాలకు కూడా ప్రత్యేక నిధులు ఇస్తామ చెప్పడం గౌరవ కారణమన్నారు. ఐదేళ వైసిపి జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ద్వారా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి జరగబోతున్నాయని ఆమె అన్నారు.

అంజలి శనివారం రహదారి నిర్మాణానికి రాజకీయ గ్రహణమా, ముహూర్తాల శాపమా...!

గ్రహణం వీడేదెప్పుడు... రహదారి పూర్తయ్యేదెప్పుడు
పదేళ్లలో నాలుగు సార్లు శంకుస్థాపనలు
శంకుస్థాపనలకే పరిమితమవుతున్న అంజలి శనివారం రహదారి

విశాలాంధ్ర-చింతపల్లి అల్లూరి జిల్లా : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోని అంజలి శనివారం రహదారికి రాజకీయ గ్రహణం ఏమైనా పట్టుకుందా? ఆ గ్రహణం వీడేందుకు శాంతులేమైనా చేయించాలా? అనే పలు సందేహాలు ఆ ప్రాంత ప్రజలలో వ్యక్తమవుతున్నాయి. ఈ పంచాయితీ ఏ ముహూర్తాన ఏర్పడిందో, ఆ పంచాయతీకి రహదారి శంకుస్థాపన ఏ ముహూర్తాలలో చేస్తున్నారో కానీ! అప్పుడు పట్టిన గ్రహణం స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు పూర్తి కావస్తున్నా నేటికీ వీడలేదు. గడచిన పదేళ్ల కాలంలో ఈ రహదారి నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు నాలుగు సార్లు శంకుస్థాపనలు చేశారంటే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే. జాజులపాలెం నుండి అంజలి శనివారం వరకు సుమారు 2 కోట్ల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన ఈ రహదారి నిర్మాణ పనులను పదేళ్ల క్రితం అప్పటి అరకు పార్లమెంటు సభ్యురాలు కొత్తపల్లి గీత లాంఛనంగా ప్రారంభించారు. దేవుడు కరుణించినా పూజారి కరుణించలేదు అన్న చందంగా అప్పుడు ఆ పనులు దక్కించుకున్న గుత్తేదారుడు ఆ పనులను ఆదిలోనే నిలిపివేశాడు. ఆ తరువాత అదే రహదారికి 2018లో అప్పటి శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి లాంఛనంగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అయినప్పటికీ రహదారి నిర్మాణ పనులు పూర్తి కాలేదు. ఆనాడు వారిద్దరూ ప్రతిపక్ష వైకాపాలో ఉన్నారు. తరువాత 2019లో వైకాపా ప్రభుత్వంలో పాడేరు శాసన సభ్యురాలిగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆ రహదారి నిర్మాణ పనులకు మరలా శంకుస్థాపన చేశారు. ఆ తరువాత జెడ్పిటీసీ పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనూష దేవి, స్థానిక సర్పంచ్ పేట్ల రాజుబాబుతో కలిసి మరో మారు శంకుస్థాపన చేశారు. మండలం మొత్తంలో ఇలా నాలుగు సార్లు శంకుస్థాపనలు జరిగి పూర్తికాని రహదారి ఏదైనా ఉందంటే అది అంజలి శనివారం రహదారి అని చెప్పక తప్పదు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్రాలలో ఓటమి ప్రభుత్వాలు కొలువుదీరిన నేపథ్యంలో ఇప్పటికైనా పూర్తి చేస్తారా? లేక నూతనంగా శంకుస్థాపనలు చేసి మరలా మమ అనిపిస్తారా అని ఈ ప్రాంతీయులు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పలు గ్రామాల్లో కాలువల్లో పూడికతీత, బ్లీచింగ్, పాగింగ్ కార్యక్రమాలు నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని గాదెలవలస, దయానిధిపురం, కోట సీతారాంపురం, తామరకండి, రేపటివలస తదితర గ్రామాల్లో పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగముగా కాలువల్లో పేరుకుపోయిన పూడికతీతతీయడం, కాలువలవద్ద బ్లీచింగ్ జల్లడం, దోమలు నివారణ కోసం పాగింగ్ చేయడం వంటి కార్యక్రమాలను ముమ్మరంగా సాగుతున్నాయని ఎంపిడిఓ ఈశ్వరరావు, పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి సూచనల మేరకు గ్రామాల్లో ఆరోగ్యాన్ని కాపాడేందుకు కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షం పడుతున్న కార్యక్రమాలను సర్పంచులు కార్యదర్శులు దగ్గరుండి చేయిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,క్లాప్ మిత్రలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు గ్రామాలలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఐఏఎస్ బుధవారం గోదావరి వరద ముంపు గ్రామాలలో పర్యటించారు వారు జీడిగుప్ప ములకపల్లి గ్రామాలను కొండగుట్టలలోని పునరావాస కేంద్రాలను సందర్శించి, వరద బాధిత కుటుంబాలతో మాట్లాడి వరద బాధితుల సమస్యలు అడిగి తెలుసుకుని ఉన్నారు. కొన్ని కుటుంబాలకు ఆయన స్వయంగా ఉల్లిపాయలు, బంగాళదుంపలు 1 కేజీ చొప్పున, బెండకాయలు ముప్పావు కేజీ, 1కేజీ మంచి నూనె ప్యాకెట్లు అందజేశారు. ఆయా గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్‌తో తమకు ఇంకా దోమతెరలు, కిరోసిన్, టార్పాలిన్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సూరజ్ గనోరే ఐఏఎస్, సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ ఐఏఎస్., ఐటీడీఏ పీవో కావూరి చైతన్య తహసిల్దార్ మౌలానా పజిల్, ఎటపాకసీఐ రామారావు, విఆర్ పురం ఎస్సై నాగరాజు కూనవరం ఎస్సై శ్రీనివాసరావు, జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ముత్యాల రామారావు, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ అధికారుల తప్పిదానికి... వినియోగదారులకు తిప్పలు

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి గ్యాస్ డివిజన్ అధికారుల తప్పిదానికి గ్యాస్ వినియోగదారులకి తిప్పలు తప్పడం లేదని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రావు అన్నారు. బుధవారం ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్‌లతో కలిసి వారు మాట్లాడుతూ చింతపల్లి డివిజన్ పరిధిలోని గూడెం కొత్త వీధి, సీలేరు, కొయ్యూరు ప్రాంతాల ప్రజల సౌకర్యంగా చింతపల్లి డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ డివిజన్ పరిధిలోని జీకే వీధి, చిత్రాలగొప్ప ప్రాంతాలలో గ్యాస్ వినియోగదారుల సౌకర్యార్థం గ్యాస్ గోదాములు ఏర్పాటు చేసిన అధికారులు అక్కడ నుంచే ఆ ప్రాంతాల ప్రజలకు గ్యాస్ సరఫరా చేసేవారన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మూడు ఉచిత గ్యాస్ బండలకు సంబంధించి గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకోవలసి రావడంతో చింతపల్లి జీకే వీధి కొయ్యూరు మండలాలకు సంబంధించి సుమారు 17వేల పైచిలుకు గ్యాస్ వినియోగదారులు గ్యాస్ గోదాముల చుట్టూ ఈకేవైసీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. చింతపల్లి కి సంబంధించిన అధికారులు చేసిన తప్పిదాల వలన వినియోగదారులను ఈ కే వైసీ కోసం జీకే వీధి, చిత్రాలగొప్పు వెళ్లాలని అధికారులు సూచిస్తుండ డంతో, గ్యాస్ వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారని, అధికారులు చేసిన ఇటువంటి తప్పిదాలు వలన వినియోగదారులు తిప్పలు పడవలసిన పరిస్థితి దాపురించిందని, ఏ ప్రాంతంలో గ్యాస్ వినియోగదారులకు ఆ ప్రాంతంలోనే గ్యాస్ ఈ కేవైసీ చేసే విధంగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఆ విధంగా కాకుండా వినియోగదారులను ఇబ్బంది పెట్టి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చేయడం సరికాదని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి గ్యాస్ వినియోగదారుల కు ఈ కేవైసీ లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు కోరారు.

అసెంబ్లీ సమావేశాలు అమరావతిలోనా.. ఢిల్లీ జంతర్ మంతర్‌లోనా..?

- అసెంబ్లీలో గళం విప్పే పాడేరు ఎమ్మెల్యే ఎక్కడ..?
- రాజకీయ లబ్ధికోసమే ఢిల్లీ జంతర్ మంతర్‌లో వైసీపీ ధర్నా
- పాడేరు తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-పాడేరు న్యూస్ : అసెంబ్లీ సమావేశాలు అమరావతి లోన లేక ఢిల్లీ జంతర్ మంతర్ లోన అని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఒక ప్రకటన ద్వారా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆ ప్రకటనలో అసెంబ్లీ సమావేశాల ముందు రోజు గిరిజన ప్రాంతంలో నెలకొన్న జీవో నెంబర్ మూడు పునరుద్ధీకరణ ,ప్రత్యేక గిరిజన డీఎస్సీ, 1/70 చట్టం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని అంశంపై అసెంబ్లీలో పోరాటమే కాకుండా,ఏ నమ్మకంతోనైతే నన్ను గెలిపించారు ఆ నమ్మకంతో గిరిజనుల పక్షాన గొంతెత్తి ప్రశ్నిస్తానని చెప్పిన మన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అసెంబ్లీలో కాకుండా ఢిల్లీ జంతర్ మంతర్ లో పాల్గొనడం విడ్డురంగా ఉందని, ఇదేనా గిరిజనులు ఎంతో నమ్మకంతో మిమ్మల్నిఓటు వేసి గెలిపిస్తే గిరిజన ప్రాంతం సమస్యలపై గళం విప్పకుండా మీ రాజకీయా, ఆర్థిక లబ్ధి కోసం మీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి చేసే కంత్రి షేస్టాలకు మీరు సై అనడం సిగ్గుగా లేదా అని ఆమె అన్నారు. ప్రెస్ మీట్‌లు పెట్టి అసెంబ్లీలో గిరిజన ప్రాంత సమస్యలపై ప్రశ్నిస్తా అని అనడం మీకు సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు.రాజకీయ లబ్ధి కోసమే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ జంతర్ మంతర్‌లో ధర్నా చేపట్టాడన్నారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంత ప్రజలు, మేధవులు ఆలోచించాలని గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని ఆమే పేర్కొన్నారు.

ప్రభుత్వాల మార్పు తప్ప... రహదారి మార్పు చూడలేమేమో..?

అనుమానం వ్యక్తం చేస్తున్న అంజలి శనివారం పంచాయతీ నాయకులు పోతురాజు వెంగళరావు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వాలలో మార్పు తప్ప మా అంజలి శనివారం పంచాయతీ రహదారి అభివృద్ధిలో మార్పు కనిపించడం లేదని ఆ పంచాయతీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, ప్రస్తుత ఎంపీటీసీ సభ్యుడు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావులు అన్నారు. బుధవారం చింతపల్లి వచ్చిన వారు స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న ఎంతమంది అధికారులు వచ్చి పోతున్న అంజలి శనివారం పంచాయతీ రహదారి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అనేక పర్యాయాలు ఈ రహదారి పూర్తి చేసేందుకు శంకుస్థాపనలు చేశారే తప్ప రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారన్నారు. కిటుముల పంచాయతీ జాజులపాలెం వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగినప్పటికీ అక్కడ నుండి అంజలి శనివారం వరకు రహదారి అధ్వాన్నంగా ఉంటుందన్నారు. ఈ రహదారిని తారు రోడ్డుగా మలచేందుకు ప్రయత్నించినప్పటికీ అనివార్య కారణాల వలన నిర్మాణం పూర్తి కావడం లేదని, ప్రతి ఏటా వర్షాకాలంలోనే గాక ఇతర కాలాల్లోనూ ఈ రహదారి గుండా ప్రయాణించేందుకు వాహన చోదకులు ప్రయాణికులు అష్ట కష్టాలు పడవలసిన పరిస్థితి ఉందన్నారు. వర్షాకాలంలో అయితే రహదారి కోతకు గురై ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లలో అంజలి శనివారం పంచాయతీ కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదంటే అతిశయోక్తి కాదన్నారు. వందేళ్ల స్వాతంత్య్ర చరిత్ర లోనైనా తమ పంచాయతీ కి తారు రోడ్డు రహదారి నిర్మాణం జరిగి ఆర్టీసీ సౌకర్యం అందుబాటులోకి వస్తుందా అనే అనుమానం కలుగుతుందని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాలలో ఉన్న కూటమి ప్రభుత్వాలు సంయుక్తంగా ఆలోచన చేసి అంజలి శనివారం పంచాయతీకి తారు రోడ్డు రహదారి నిర్మాణ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

26న బహిరంగ వేలం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈనెల 26వ తేదీన స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగు తుందనిని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.2024-25 నుండి 2026-27 ఆర్థిక సంవత్సరములకు గాను అనగా జూలై ఒకటో తేదీ నుంచి 2027 జూన్ 30 వరకు తోటపల్లి హెడ్ వాటర్ పర్బు ఏరియా వద్ద గల కొబ్బరి, జీడి, మామిడీ చెట్ల ఫలసాయము అనుభవించుకొను హక్కును పొందు నిమిత్తము బహిరంగ వేలం నిర్వహించబడునన్నారు. ఆశక్తి గల వారు సదరు బహిరంగ వేలంలో పాల్గొనగలరని కోరారు. మరిన్ని వివరముల నిమిత్తము కార్యాలయము పని గంటలలో సంప్రదించ గలరని తెలియజేసారు.

ప్రైవేటు పాఠశాలను డిఈఓ పరిశీలన

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : అల్లూరి జిల్లా డిఈఓ పి.బ్రహ్మాజీరావు బుధవారం రాజవొమ్మంగి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్ఇఓ కార్యలయంలో రికార్డులను పరిశీలించారు, అనంతరం రాజవొమ్మంగి లో కొత్తగా ఏర్పాటు చేసిన సెయింట్ మేరీ పాఠశాలను పరిశీలించి, వివరాలు ఆడిగి తెలుసుకున్నారు, పాఠశాల సిబ్బందికి సూచనలు చేస్తూ కచ్చితంగా అందరు ట్రైన్డ్ ఉపాధ్యాయులు ఉండాలని, పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచాలని,అలాగే పిల్లలకి, మంచినీరు, టాయిలెట్స్ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా రంపచోడవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో పర్యటించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎమ్ఇఓ సురారెడ్డి, సీఆర్పీ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : రాజమహేంద్రవరం ఆర్ఎస్ స్వేచ్ఛ సోసైటీ డైరక్టర్ డాక్టర్ కే.స్వాతి ఆద్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో మండలంలోని జీఎంవలస పంచాయితీ పరిధిలోని ఉత్తలూరు గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు సుమార్ 150 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ స్వేచ్ఛ సోసైటీ డైరక్టర్ స్వాతి మాట్లాడుతూ వర్షకాలంలో వచ్చే వ్యాదులు పట్ల గిరిజనులు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి పలు సూచనలు సలహాలు చేసారు. తమ సోసైటీ ద్వారా ఏజెన్సీలో అనేక గిరిజన గ్రామాలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాల విద్యార్థులు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్స్. గ్రామస్తులకు చార్జీంగ్ లైట్స్, బట్టలు, దుప్పట్లు, తధితర సామాగ్రి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

జనరేటర్ సాయంతో నీటి సరఫరా

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మండలంలోని పుల్లంగి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు బుధవారం నాడు జనరేటర్ సహాయంతో గ్రామస్తులకు పాఠశాలలకు నీటిని అందించడం జరిగింది. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో పలుచోట్ల వృక్షాలు పడి కరెంటు నిలిపివేయడం జరిగింది. ఈ క్రమంలో పుల్లంగి పంచాయతీ పరిధిలోని పుల్లంగి, అద్దరివలస, ఆకుమామిడి కోట గ్రామాలకు కరెంటు సరఫరా పిలిపివేయడంతో పంచాయతీ ప్రజలు నీటి సరఫరా లేక నానా అవస్థలు పడుతున్నారు. పంచాయతీ సర్పంచ్ వి జార్జి బాబు మండల అధికారికి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఎంపీడీవో ఏ వీర కిషోర్ పంచాయతీకి జనరేటర్ సహకారంతో పుల్లంగి పాఠశాలకు మరియు గ్రామస్తులకు, అద్దరివలస గ్రామస్తులకు త్రాగు నీటిని సరఫరా చేయడం జరిగింది. వెంటనే స్పందించిన ఎంపీడీవోకు సర్పంచ్ మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జార్జి బాబు, ఈవోపీఆర్డి & పంచాయతీ కార్యదర్శి విజయ్, మండల ప్రజా పరిషత్ ఏవో పి జయంతి సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నైరా విద్యార్థులకు కెవికె సేవలపై అవగాహన

విశాలాంధ్ర-కురుపాం : ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, క్రృషి విజ్ఞాన కేంద్రం రస్తాకుంటుబాయి ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు పై కెవికే ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధ్రువ అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాల నైరా విద్యార్థులు విజ్ఞాన యాత్రలో బాగంగా క్రృషి విజ్ఞాన కేంద్రం రస్తాకుంటుబాయిను సందర్శించి అక్కడ చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధృవ ప్రస్తుతం కెవికెలో పండిస్తున్న నమూనా పంటలు, కోళ్ళు పెంపకం, ఆవరాల సాగు, వివిధ రకాల సేవలపై అవగాహన కల్పించారు.

నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ మృతికి సంతాపం

విశాలాంధ్ర-సీతానగరం : నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో ఈశ్వరరావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రెండునిమిషాలుపాటు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఉపాధిహామీపథకం ఏపిఓభాను, జేఈ కృష్ణ,మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపు గ్రామాల్లో సబ్ కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-వి.ఆర్. పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా ఫ్లడ్స్ నోడల్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్ ఐఏఎస్ రంపచోడవరం మంగళవారం శ్రీరామగిరి, ధర్మ తాళ్ల గూడెం వడ్డిగూడెం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, వరద బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీరామగిరి వరద బాధిత కుటుంబాలకు స్వయముగా కందిపప్పు బియ్యం పంపిణీ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక తహసిల్దారు మౌలానా పాజిల్, సీఐ రామారావు, ఎస్సై నాగరాజు ఆర్ ఐ రామకృష్ణ వివిధ శాఖల అధికారులు సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడి కుటుంబాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-గంగవరం : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నెల్లిపూడి వాగులో పడి మృతి చెందిన లోతా మోహన్ రావు కుటుంబాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రామర్శించారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి డిసిసిబి మాజీ డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు కొత్తడ సర్పంచ్ కామరాజు దొర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలుమూరి సత్యనారాయణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఎంపీడీవో మృతిపై నిరసన

విశాలాంధ్ర-సీతంపేట: నర్సాపురం ఎంపీడీవో వెంకటరమణ అకాల మరణ వార్త ఎంతగానో కలచివేసింది. వారి కుటుంబ సభ్యులకు సీతంపేట ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంపీడీవో వెంకటరమణ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, బుధవారం 11 గంటలకు వారి కార్యాలయాల నందు, మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు

తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు హర్షం

విశాలాంధ్ర-ఎటపాక : అన్ని ప్రాంతాల,అన్ని రంగాల అభివృద్ధికి కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలతో కేంద్ర బడ్జెట్లో రాష్ట్రంకు నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు హర్షం వ్యక్తం చేశారు. రంపచోడవరం పోలవరం నియోజకవర్గంలో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు కూడా నిధులు కేటాయించడంతో త్వరితగతిన ప్రాజెక్ట్ అలాగే నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్‌ల నాయకత్వంలో రంపచోడవరం నియోజకవర్గం సర్వదాభివృద్ధి జరుగుతుందని ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు.

గొల్లగూడెంలో వెటర్నరీ వైద్య శిబిరం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లిలోని, గొల్లగూడెం గ్రామాలలో వరదల కారణంగా సీజనల్ వ్యాధులు వస్తాయని, వెటర్నరీ డాక్టర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం వెటర్నరీ వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గొర్రెలు గేదెలు మేకలు సీజనల్ వ్యాధులు వస్తాయని, ముందు జాగ్రత్తగా సంబంధించిన మెడిసిన్‌ను వెటర్నరీ సిబ్బంది పులి వెంకీ వెంకట్ వారి చేతులమీదుగా వెటర్నరీ మందులను ఆయా రైతులకు ఇవ్వడం జరిగింది. ఎవరైనా మెడిసిన్స్ తీసుకోకపోతే వెటర్నరీ హాస్పిటల్‌కి వచ్చి తీసుకోవాలని తెలియజేశారు. గొర్రెలు మేకలని హాస్పిటల్ కి తీసుకువెళ్లడం కష్టతరమని ఈ మెడికల్ క్యాంపు పెట్టడం జరిగిందని తెలిపారు. రైతులందరం వెటర్నరీ డాక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం మండలం యాదవ సంఘం మండలం అధ్యక్షులు మోడెం నరేష్ యాదవ్ వెటర్నరీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరద నష్టాలపై పూర్తి సమాచారం సేకరించండి

బాధితులకు నిత్యవసరాలు 80 శాతం పంపిణీ పూర్తి
జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : వరద ప్రభావిత గ్రామాలలో జరిగిన నష్టాలపై పూర్తి సమాచారం సేకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. అధికారులు గుర్తించిన బాధితులకు పూర్తి స్థాయిలో నిత్యావసర సరుకులు అందించాలని చెప్పారు. బుధవారం చింతూరు కమాండ్ కంట్రోల్ రూం నుండి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా ఈనెల 25 నాటికి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. కూనవరం వెళుతున్న రోడ్డు తెగిపోయిందని అది మినహా మిగిలిన అన్ని రోడ్లు వినియోగం లోకి వస్తాయని ట్రాక్టర్లు పెట్టుకుని అన్ని గ్రామాలకు సరుకులు చేరవేసి నిత్యావసర సరుకులు పూర్తి చేయాలన్నారు. బాధితులు దోమతెరలు అడుగుతున్నారని, కాకినాడ, విశాఖపట్నం నుండి సేకరిస్తున్నామని రావడానికి రెండు రోజులు పడుతుందని వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు. 10 వేల లీటర్ల పాలకు ఇండెంట్ పెట్టారని పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా కిరోసిన్ను అందించాలన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా తాగునీటి సరఫరా చర్యలు చేపట్టాలన్నారు. అరకొరగా మంచి నీటి సరఫారా చేస్తే సమస్యలు వస్తామని పేర్కొన్నారు. మంచినీటిని వేడి చేసుకుని వినియోగించాలని అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీ ఇంటికి 10 క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాలని, మంచినీటిలో క్లోరిన్ మాత్రలు కలుపుకుని తాగటం పై అవగాహన కల్పించాలని అన్నారు. నిత్తావసర సరుకులు, డీజిల్, కిరోసిన్, పెట్రోలు దుర్వినియోగం జరగకుండా అధికారులు పర్య వేక్షణ ఉండాలన్నారు. కొంత మందికి ఇస్తున్నారు, కొంత మందికి ఇవ్వడం లేదనే మాట రాకూడదన్నారు. బియ్యం అందరికి పారదర్శకంగా పంపిణీ చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల విషజ్వరాలు నమోదవుతున్నాయని వైద్య సిబ్బంది మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. అవసరమైన చోట జనరేటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రానున్న 12 గంటల్లో గోదావరి వరద ప్రవాహం తగ్గు ముఖం పడుతుందన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్, రంపచోడవరం, పాడేరు, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు సూరజ్ గనోరే, వి.అభిషేక్, కావూరి చైతన్య, తాహాశీల్దారులు, ఎంపిడి ఓలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల లారీ డ్రైవర్లకు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆహారం అందజేత

విశాలాంధ్ర-చింతూరు : వరద బాధితుల సహాయార్థం జికే సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ బుధవారం లారీ డ్రైవర్లకు భోజనం వండిం వడ్డించారు. గత నాలుగు రోజులుగా జాతీయ రహదారిపై నిలిచిపోయిన వందలాది లారీలు వాటి డ్రైవర్లుకు ఆహారం లేక అలమటిస్తున్నారని గ్రహించి తన ఆవరణలోనే భోజనం వండించి చట్టి జాతీయ రహదారి జంక్షన్లో ఆటోల ద్వారా భోజనాన్ని తరలించారు. . ఎన్నో వందల కిలోమీటర్ల నుండి లారీ డ్రైవర్లు పొట్టకూటి కోసం చేస్తున్న వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్ల వరదల వల్ల పడుతున్న ఇబ్బందులను గ్రహించి ఆయన సొంతంగా తయారు చేయించిన ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనాన్ని సుమారు 200 మంది డ్రైవర్లుకు అందజేశారు. వరదల సమయంలో నిత్యాసరాలు కూడా దొరకక స్థానికులే ఇబ్బంది పడుతున్న సమయంలో పొరుగు రాష్ట్రాల నుండి ఇతర సుదూర ప్రాంతాల నుండి వచ్చి వరదల వల్ల చిక్కుకున్న వారి పరిస్థితి దయానియంగా ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించి వారి ఆకలిని తీర్చే ప్రయత్నం చేయాలన్నారు. వరదలు తగ్గి రహదారులు పూర్తిగా ఏర్పడే వరకు తాను భోజన సౌకర్యం కల్పిస్తానని ఎటువంటి సమస్యలు ఉన్నా కానీ తన జెసిబి మరియు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి నీటిలో చిక్కుకున్న వాహనాలను కూడా బయటకు తీసేందుకు సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జికె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్కే షాజహాన్. రియాజ్. అజీజ్. బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మాదిగ పల్లెలో దండోరా జెండా ఎగరాలి

జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు డా.చినబాబు

విశాలాంధ్ర-గంగవరం... ఎంఆర్పిఎస్ ఏర్పడి ముప్పై సంవత్సరాల సందర్భంగా పోరాట పటిమను ఉద్యమ స్ఫూర్తిని ప్రతీ గ్రామానికి తీసుకుని వెళ్లేలా ప్రతీ మాదిగ బిడ్డ కృషి చెయ్యాలని అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నిడమర్తి చినబాబు అల్లూరి జిల్లా ఏజెన్సీ మాదిగలకు పిలుపునిచ్చారు. గంగవరం మండలం పిడతమామిడి గ్రామం లో మండల ఎంఆర్పిఎస్ కార్యదర్శి గెంజేటి మోషే ఆధ్వర్యంలో డాక్టర్ నిడమర్తి చినబాబు ఆధ్యక్షతన జిల్లా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చినబాబు మాట్లాడుతూ గ్రామాలలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మనం మన సమస్యలను పరిష్కరించుకోవాలంటేమాదిగ జాతి మొత్తం ఏకంగా ఉంటూ ఐక్యత తో ముందుకు నడవాలని, ప్రతీ కుటుంబం విద్యకు ప్రధాన్యత ఇస్తూ జాతిని ముందుకు నడపాలని అన్నారు.గతంలో ఎన్నడూ లేనట్టుగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎన్డిఏ కూటమికి మద్దతుగా నిలవడంతో పాటు రంపచోడవరం ఎమ్మెల్యే గెలుపుకు మన వంతు కృషి చేసామని రానున్న రోజుల్లో ఏజెన్సీ మాదిగలకు ఎన్డిఏ కూటమి మనకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు వేమగిరి అర్జున్,ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు గంగవరం మండల కన్వీనర్ ములగాడ ప్రసాద్, నిడమర్తి రమేష్ కుమార్,సోమరాజు, గెంజేటి నాని, రూబేను, సింగరయ్య, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కారణంగా ప్రబలే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

చౌడుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లలిత

విశాలాంధ్ర-చింతపల్లి : ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మేల. లలిత అన్నారు. ఆ పంచాయతీ కార్యదర్శి కిముడు పూర్ణచంద్రరావు అధ్యక్షతన బుధవారం చౌడుపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గా పాటించాలని సూచించారు. అదే క్రమంలో త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నపాటి వ్యాధులు ప్రబలిన వెంటనే గ్రామాలలోని అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు, వ్యాధుల బారిస పడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తీసుకువెళ్లాలన్నారు. కాశి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి పదార్థాలను మాత్రమే భుజించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు కరుణానిధి, సీనియర్ నాయకుడు సింహచలం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మమ్మురంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక పంచాయితీ లో పారిశుధ్ధ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం స్థానిక సర్పంచ్ కారం వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి లు దగ్గర ఉండి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గోదావరీ వరదలు దృష్ట్యా, వాతావరణ మార్పులు, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం క్షీణించి, దోమలు విజృంభించి సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని, ముందస్తు చర్యల్లో భాగంగా మురుగు నీటి కాలువలను, ప్రధాన వీధులను శుభ్ర పరిచారు. గ్రామంలో కాలువలు శుభ్రపరిచిన అసంతరం కాలుపలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ సు చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికడుతున్నారు. అనంతరం ప్రధాన వీధులలో హైపో ద్రావణాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి లు మాట్లాడుతూ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త మరియు పొడి చెత్త డస్ట్ బిన్ లను వాడి పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రూథర్ ఫర్డ్ అతిథి గృహం వద్ద కూలిన భారీ వృక్షం

కొర్రు బయలు నుండి లంబసింగి, తాజంగి రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో అల్లూరి జిల్లాలో సుమారు రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా నేలలు తడిసి ముద్దయి మన్యప్రాంత రహదారులకు అడ్డంగా భారీ వృక్షాలు నేలకూలుతున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం తెల్లవారుజామున కొర్రుబయలు నుంచి లంబసింగి మీదుగా తాజంగి వెళ్లే ప్రధాన రహదారి రూథర్ ఫర్డ్ అతిథి గృహం సూచిక బోర్డు వద్ద భారీ వృక్షం నేలకూలడంతో కొర్రుబయల నుంచి లంబసింగి, తాజంగి రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ రహదారి గుండా ప్రయాణించే వాహన చోదకులు, ప్రయాణికులు చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్ కు సమాచారం అందించారు. స్పందించిన ఆయన ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ గెమ్మేలి న్యాసిరావు పోలీస్ సిబ్బందితో రహదారికి అడ్డంగా పడిన ప్రాంతాన్ని సందర్శించి చుట్టుపక్కల గ్రామస్తులు, జెసిబి సహాయంతో కూలిన వృక్షాన్ని ముక్కలు చేసి తొలగించారు. రహదారులు వద్ద భారీ వృక్షాలు కూలుతుండడంతో రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బంది వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టి చెట్లను తొలగించి ప్రయాణికులు యధావిధిగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవడం శుభ పరిమాణమని వాహన చోదకులు, ప్రయాణికులు, ఆయా ప్రాంత ప్రజలు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

వరద ముంపు గ్రామాల్లో వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్అనిల్ కుమార్, డాక్టర్ లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో వరదలు పట్టిన ముంపు గ్రామాలలో రోడ్ బ్లాక్ చేసిన రాక పోకలు లేని గ్రామాలలో మర బోట్లతో ప్రాణాలను లెక్క చేయకుండా వెళ్లి అక్కడ వున్నా ప్రజలకు మెడికల్ క్యాంప్స్ పెట్టటం జరిగింది. అలాగే వరద పట్టని గ్రామాలలో మెడికల్ క్యాంప్స్ మంగళవారం నిర్వహించారు. అలాగే రెహబిషన్ సెంటర్స్ మెడికల్ క్యాంపు లు పెట్టి మెడికల్ వారు సేవలు అందించంటాం జరిగింది. మొత్తం పేసెంట్ :567 మందికి మందులు ఇవ్వటం జరిగింది. జ్వరాలు కేసులు :6 వీరికి రక్త పరీక్షలు చేశారు. మలేరియా కేసులు లేవు మాములు జ్వరాలు, డైఏరియా కేసులు లేవు స్నేక్ బైట్ కేసులు లేవు మొత్తం జలుబు దగ్గు, ఒళ్ళు నొప్పులు,, కాళ్ళు మేసిస వారు వచ్చి మందులు తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి హెచ్ వి పున్నమ్మ చంద్రమ్మ, శ్రీనివాస్, మంగ, పార్వతి బూబామ్మ రామారావు భీమమ్మ శ్రీవిద్య సత్యనారాయణ ఆశలు మౌనిక, మంజు, సుజాత, అనిత, వెంకమ్మ, అలివేలు, కన్నమ్మ సంధ్య, రమాదేవి జ్యోతి, సంధ్యారాణి రాధ పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలను జేసి సందర్శన

విశాలాంధ్ర-ఎటపాక : వరద బాధితుల పునరావాస కేంద్రాలలో ఉంటున్న ప్రజలకు ఎప్పటికప్పుడు వరద సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఎటపాక మండలంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ వరద సహాయక చర్యలపై పర్యటించడం జరిగింది. ముందుగా ఏటపాక మండలంలోని త్రిపుర వీడు గ్రామ పంచాయతీ పరిధిలోని సీతాపురం జడ్పీ హైస్కూల్లో వరద బాధితుల పునరావాస కేంద్రంను, అదేవిధంగా గన్నవరం గ్రామంలో జాయింట్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ వరద పునరావాస కేంద్రంలో ఉంటున్న బాధితులందరికీ ప్రభుత్వం ద్వారా బియ్యం, కందిపప్పు, కూరగాయలు, వంటనూనె తదితర నిత్యవసర వస్తువులు ఎక్కడికక్కడ వరద బాధితులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ అంట స్పెషల్ కలెక్టర్ మమ్మీ, తాసిల్దార్ శేఖర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికి సైతం గిరి గ్రామాల్లో నడక కూడా నరకమే...

సరైన రహదారులు లేక బడికి వెళ్లాలంటే విద్యార్థులు సాహసం చేయవలసిందే



విశాలాంధ్ర-చింతపల్లి : చిన్నపాటి వర్షానికి సైతం మండలంలోని పలు గ్రామాలకు ప్రయాణించాలంటే పడరాని పాట్లు పడవలసి వస్తోందని, లోతుగెడ్డ జంక్షన్ భీమనవీధి గ్రామా ప్రజలు వాపోతున్నారు. మట్టి రోడ్లు కావడంతో పాటు గుంతల మయం కావడంతో వర్షం కురిసిన ప్రతిసారి చిత్తడి చిత్తడిగా తయారవ్వడమే కాకుండా ఆ గుంతల్లో నీరు నిలిచి వాహన దారులు, ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారుల్లో నడిచి వెళ్లేందుకు సైతం పరిస్థితులు ప్రతికూలంగా తయారయ్యాయని ఈ ప్రాంతీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని భీమనవీధి నుండి లోతుగెడ్డ జంక్షన్ గ్రామానికి మధ్య రహదారి పరిస్థితి ఇది. గ్రామంలో వీధి రహదారుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. లోతుగెడ్డ జంక్షన్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఇదే బురద రహదారి గుండా పిల్లలు విద్య నభ్యసించేందుకు వెళుతుంటారు. వర్షాకాలంలో ఈ రహదారిలో పిల్లలు బడికి వెళ్లాలంటే సాహసం. చేయాల్సిందే. పాలకులు, సంబంధిత శాఖల అదికారులు చొరవ తీసుకుని మట్టి రహదారిని సిమెంట్ రహదారిగా నిర్మించాలని భీమనవీధి గ్రామస్తులు కోరుతున్నారు.

కాంప్లెక్స్ పరిధిలో 5 నుంచి 6 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

విశాలాంధ్ర-సీలేరు : సీలేరు కాంప్లెక్స్ పరిధిలో గల జలవిద్యుత్ కేంద్రాల్లో ఐదు నుంచి ఆరు మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నామని ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీలేరు కాంప్లెక్స్ పరిధిలో విస్తారంగా కురుస్తుండంతో జలాశయంలో ఆశాజనకంగా నీటి నిల్వలు వచ్చి చేరడంతో ఈ నీటి నిల్వలు వృధాగా పోకుండా ఉండేందుకు గ్రిడ్ అధికార్లకు ఇక్కడ జలాశయాల పరిస్థితిని వివరించి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అనుమతులు వచ్చేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కాంప్లెక్స్ పరిధిలో పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నామని, అలాగే డొంకరాయిలో కూడా 12 మెగావాట్ల ఉత్పత్తి జరుగు తుందన్నారు. సీలేరు కాంప్లెక్స్లో వర్షాలు ప్రారంభం నాటికి 12 టిఎంసిల నీటి నిల్వలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు 40 టిఎంసిల వరకు నీటి నిల్వలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీలేరు కాంప్లెక్స్ ఇన్చార్జ్ ఎస్ఈ చంద్రశేఖర్రెడ్డి, ఈఈలు బాలకృష్ణ, రాజేంద్రప్రసాద్, ప్రభాకరరావులు పాల్గొన్నారు.

శ్రీదారాలమ్మ తల్లికి శాకాంబరి అలంకరణ

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ శ్రీదారాలమ్మ వారిని ఈ శుక్రవారం శాకాంబరి దేవిగా అలంకరిస్తున్నట్టు దారకొండ వ్యాపారస్తుడు అనుమాలశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా అమ్మవారిని భక్తులు ఆషాడ మాసంలో శాకాంబరి దేవిగా అలంకరిస్తున్నారు. ఈ శుక్రవారం దారకొండ వ్యాపారి అనుమాల శెట్టి శ్రీనివాసరావు దంపతులు పోలవరం అమ్మవారి భక్తులు వియ్యం చిన్న దంపతుల ఆధ్వర్యంలో శ్రీదారాలమ్మ వారిని శాకాంబరి దేవిగా అలంకరిస్తున్నామని భక్తులందరు విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

ఆర్టీసి బస్సు-ప్రైవేటు జీపు ఢీ

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ ఘాట్ రోడ్డులో బుధవారం ఆర్టీసి బస్సు ప్రైవేటు జీపు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. నర్సీపట్నం డిపోకు చెందిన పిటిడి బస్సు అనకాపల్లి నుంచి సీలేరు వస్తుండగా దారాలమ్మ గుడి సమీపంలో దారకొండ నుంచి చింతపల్లి ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేటు జీపును ఢీకొంది. దీంతో జీపు డ్రైవర్ సైడ్ ఉంటే ముందు టైర్ భాగం బస్సు కింద చిక్కుకుపోయింది. జీపు టైరు బస్సు కింద ఇరుక్కుపోకపోతే జీపు పక్కనే ఉన్న లోయలో పడి పెను ప్రమాదం సంబవించేది.